**పత్రికాప్రకటన** **కాకినాడ, 20.6.2018**

జిల్లాలో ఇసుక మైనింగ్‌కు అనుకూలమని గుర్తించిన 10 క్రొత్త రీచ్‌లకు అనుమతులను సత్వరం పూర్తి చేసి నిర్వహణలోకి తేవాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షతన ఆయన ఛాంబరులో జరిగింది. సమావేశంలో ప్రస్తుతం నిర్వహణలో ఉన్న రీచ్‌లలో ఇసుక లభ్యత, నిబంధనల ఉల్లంఘన కారణంగా తాత్కాలికంగా నిలుదల చేసిన రీచ్‌ల నిర్వహణ ఆర్‌డిఓలకు అప్పగింత, క్రొత్త రీచ్‌ల గుర్తింపు, అనుమతుల జారీ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 23 రీచ్‌లలో మైనింగ్ అనుమతించగా, ఇందులో 7 రీచ్‌లలో అనుమతించిన పరిమాణం మేరకుకు ఇసుక త్రవ్వకం పూర్తి కావడం వల్ల మైనింగ్ ఆపడం జరిగిందన్నారు. స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీములు తనిఖీలలో అక్రమాలను గుర్తించిన 4 రీచ్‌లలోను, నీటిముంపు, ర్యాంపులు లేకపోవడం కారణంగా మరో 3 రీచ్‌లలోను మైనింగ్ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపి వేయడం జరిగిందన్నారు. కాగా ప్రస్తుతం 3 డిసిల్టింగ్ పాయింట్‌లు, 2 డికాస్టింగ్ పాయింట్‌లు, 3 ఓపెన్ రీచ్‌లు వెరసి 8 రీచ్‌లలో ఇసుక మైనింగ్ జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఇసుక అవసరాల దృష్టిలో ఉంచుకుని, అక్రమాలు గుర్తించిన 4 రీచ్‌ల నిర్వహణను సంబంధింత ఆర్‌డిఓల పర్యవేక్షణకు అప్పగించారు. జిల్లాలో ఇసుక మైనింగ్ ఫీజుబులిటీ గుర్తించిన మరో 10 రీచ్‌లకు పర్యావరణ అనుమతులు పూర్తి చేసి సత్వరం నిర్వహణలోకి తేవాలని ఆదేశించారు. అలాగే వీటితో పాటు క్రొత్తగా గుర్తించిన మరో 7 రీచ్‌లలో ఇసుక మైనింగ్ ఫీజుబులిటీని పరిశీలించి, అవసరమైన అనుమతుల కొరకు ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పోలీస్ సూపరింటెండెట్ విశాల్ గున్ని, డిఎఫ్ఓ నందిని సలారియా, రాజమండ్రి సబ్ కలెక్టర్ సాయికాంత్‌వర్మ, రంపచోడవరం సబ్‌కలెక్టర్ డా.వినోద్‌కుమార్, గనుల శాఖ ఎడి కె.ఎల్.వి ప్రసాద్, కమిటీలో సభ్యులైన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)